నవభూమి
www.navabhoomi.in
6 హైదరాబాద్ సోమవారం 2,జూన్,2025

# పోలీసులకు యోగాభ్యాసం

**దెందులూరు జూన్ 1 నవభూమి :**అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జూన్ 21వ తేది నీ పురస్కరించుకుని, ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల పై ఈ రోజు ఏలూరు జిల్లా పెదవేగి ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు దెందులూరు పోలీసు స్టేషన్ సిబ్బంది సామూహిక యోగాసనాల సాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ "యోగాంధ్ర" వేడుకల్లో పెదవేగి ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు యోగా ప్రాముఖ్యతను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం మే 21 నుండి జూన్ 21 వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "యోగాంధ్ర" వేడుకలలో భాగంగా ఈ కార్యక్రమం జరిగింది. యోగా కేవలం శారీరక వ్యాయామం కాదని, మానసిక ప్రశాంతత, ఒత్తిడి నియంత్రణకు ఎంతగానో ఉపయోగపడుతుందని పెదవేగి ఇన్స్పెక్టర్ తెలిపారు. నిత్యం ఒత్తిడికి లోనయ్యే పోలీసు సిబ్బందికి యోగా ఎంతో అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుత పరిస్థితుల్లో యోగాకు అత్యంత ప్రాధాన్యత ఉందని, ప్రపంచవ్యాప్తంగా దీనిని ఆచరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. యోగా సాధన ఒత్తిడి, ఆందోళనల నుండి ఉపశమనం కలిగించి, ప్రతి ఒక్కరూ మానసికంగా, భౌతికంగా దృఢత్వం కలిగి ఉండటానికి సహాయపడుతుందని ఆయన నొక్కి చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు నెల రోజులపాటు జరిగే ఈ "యోగాంధ్ర" కార్యక్రమంలో భాగంగా, ఏలూరు జిల్లా ఎస్పీ గారి యొక్క ఆదేశాల పై జిల్లా పోలీసు శాఖ ప్రజల్లోకి యోగా ప్రాముఖ్యతను విస్తృతంగా తీసుకెళ్లడానికి కృషి చేస్తుందని వెల్లడించారు. ప్రజలు మరియు యువత ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దెందులూరు పోలీసు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## మేదినరావుపాలెం ఉన్నత పాఠశాల హెచ్ఎంగా పి.సురేష్



**దెందులూరు జూన్ 1 నవభూమి :**దెందులూరు మండలం మేదిన రావు పాలేం గ్రామంలో ఉన్న ఉన్నత పాఠశాల హెచ్ఎంగా పి సురేష్ బదిలీపై రానున్నరు. సోమవారం దెందులూరు మండలం మేదినరాయపాలెం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పి సురేష్ ఉద్యోగ బాధ్యతలు స్వీకరిస్తారు.

## రామారావుగూడెంలో రేషన్ షాపును ప్రారంభించిన గ్రామ పార్టీ అధ్యక్షులు, ఎఏంసి డైరెక్టర్






**దెందులూరు జూన్ 1 నవభూమి :**తెలుగుదేశం కూటమి ప్రభుత్వం నిత్యవసర సరుకులు రేషన్ సరుకులను జాతీయ ప్రజా పంపిణీ పథకం ద్వారా రేషన్ షాపుల ద్వారా బియ్యం పంచదార సరుకులను అందించే కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ సందర్భంగా రామారావు గూడెం మలక చర్ల గ్రామాల్లో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దాసరి రాజు, దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలిన కుమారి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పర్వతనేని సుబ్బారావు, వీరబోయిన వీరన్న,బాలిన కామయ్య పేరం ఏసుదాసు, రాజబోయిన రమేష్, పేరం నాగరాజు, కొడుదల కేశవరావు, కాలిగోపిరాజు పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో రేషన్ డీలర్లు కొత్తపల్లి రాంబాబు బాలిన శివ సత్యవతి ఆధ్వర్యంలో రేషన్ షాపులను ప్రారంభించారు.

## నేడు చెక్కపల్లిలో శ్రీకృష్ణ దేవాలయ ప్రతిష్ట మహోత్సవం





**దెందులూరు జూన్ 1 నవభూమి :**శ్రీకృష్ణుడి దేవాలయం ప్రతిష్టకు సిద్ధంగా తయారయింది. రకరకాల విద్యుత్ అలంకరణలతో ఆలయం అత్యంత సుందరంగా తయారైంది. ఏలూరు జిల్లా ముసునూరు మండలం చెక్కపల్లి గ్రామంలో జూన్ రెండవ తేదీ నుండి శ్రీకృష్ణ దేవస్థాన ప్రతిష్ట మహోత్సవాన్ని నిర్వహిస్తున్నామని చెక్కపల్లి శ్రీకృష్ణ దేవస్థాన కమిటీ తెలిపింది. జూన్ 2వ తేదీ నుండి 5వ తేదీ వరకు సంప్రదాయబద్ధంగా వేద పండితులు అగ్ని హెూమాల సాక్షిగా బంధుమిత్రులతో అంగరంగ వైభవంగా శ్రీకృష్ణదేవ స్థాన ప్రతిష్ట మహోత్సవం కనుల పండుగ నిర్వహిస్తున్నామని తెలిపారు. 5వ తేదీన ఉదయం 8 గంటల ఒక్క నిమిషానికి శ్రీకృష్ణ విగ్రహ ధ్వజస్తంభం బొడ్డు రాయి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని స్వామివారికి పూర్ణాహుతి కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు 5వ తేదీ ఉదయం 10 గంటల నుండి ఆలయం వద్ద భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వందలాదిమంది భక్తులు చెక్కపల్లి గ్రామస్తులు వారి బంధువులు పాల్గొన్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని చెక్కపల్లి శ్రీకృష్ణ దేవస్థాన కమిటీ తెలిపింది. దీంతోపాటు శ్రీ మురళీకృష్ణ కోలాట బృందం ఆధ్వర్యంలో కోలాటం భజన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం రాత్రి 8 గంటల నుండి పూలరంగడు అనే పౌరాణిక నాటకం నిర్వహించడం జరుగుతుందని చెక్కపల్లి శ్రీకృష్ణ దేవస్థానం కమిటీ తెలిపింది. ఈ సందర్భంగా చెక్కపల్లి ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది.

## పోతునూరులో రేషన్ షాపు దుకాణాన్ని ప్రారంభించిన క్లస్టర్ ఇంచార్జ్ బొడ్డేటి మోహన్ బాబు

### గ్రామ టిడిపి అధ్యక్షుడు నున్న లక్ష్మణ్

**దెందులూరు జూన్ 1 నవభూమి :**తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్ని రకాల ప్రజల అభివృద్ధి సంక్షేమానికి చర్యలు తీసుకుందని దెందులూరు తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ బొడ్డేటి మోహన్ బాబు, పోతునూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నున్న లక్ష్మణ్, పార్టీ కార్యదర్శి తోట సురేష్ , యూనిట్ ఇంచార్జ్ బాయి రాంప్రసాద్ అన్నారు. ఆదివారం దెందులూరు మండలం పోతునూరు గ్రామంలో టిడిపి కూటమి అధికారంలోకి రాగానే ఏర్పాటుచేసిన జాతీయ ఆహార పంపిణీ పథకం కార్యక్రమాన్ని స్థానిక నేతలతో కలిసి బొడ్డేటి మోహన్ బాబు, నున్న లక్ష్మణ్, యూనిట్ ఇంచార్జ్ బాయి రాంప్రసాద్, తోట సురేష్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డొక్కు వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ తలారి ధన్య కుమార్, సహకార సంఘం బ్యాంకు మాజీ అధ్యక్షులు కొత్త సాంబశివరావు, సాగునీటి వినియోగదార సంఘం అధ్యక్షులు చలసాని రాంబాబు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత లంక అప్పారావు, గండి రాజా, ఎర్నేటి పండు, పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



### గత వైసిపి ప్రభుత్వ హాయంలో

# పేదల బియ్యం కూడా పెద్దఎత్తున స్మగ్లింగ్

◆ పేదల బియ్యం అక్రమాలను అరికట్టేందుకే ప్రభుత్వం కఠిన చర్యలు ◆ పేదల బియ్యాన్ని సక్రమంగా పంపిణీ చేయపోతే డీలర్ల లైసెన్స్ రద్దు చేస్తాం ◆ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వెల్లడి





**అనంతపురం జూన్ 01 నవభూమి :**గత వైసిపి ప్రభుత్వంలో పేదల బియ్యాన్ని కూడా మగ్లింగ్ చేసి వైసిపి పెద్దలు సొమ్ము చేసుకున్నారని నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజవర్గం కొత్త చెరువు మండల కేంద్రంలో ఆదివారం ప్రభుత్వ చౌక ధాన్యపు ద్వారా బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రారంభించారు. అనంతరం వృద్ధుల ఇంటికి వద్దకు ఎమ్మెల్యే స్వయంగా వెళ్లి నిత్యావసర వస్తువులు అందజేశారు. పేదలకు రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి స్థానిక ప్రజాప్రతినిధులు,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పూల వర్షం కురిపించి అపూర్వ స్వాగతం పలికారు. ముందుగా కొత్త చెరువు ,పుట్టపర్తి ,బుక్క పట్నం మండల కేంద్రంలోని ప్రభుత్వ చౌక ధాన్యపు షాపుల డీలర్ల ద్వారా ప్రజలకు అందిస్తున్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, గత ఐదేళ్ల వైసిపి పాలనలో పేదలకు ఇచ్చే రేషన్ బియ్యం సైతం పక్కదారి పట్టించారని మండిపడ్డారు. పేదల బియ్యం అక్రమాలను అరికట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుందని చెప్పారు. పేదల బియ్యాన్ని సక్రమంగా పంపిణీ చేయని డీలర్ల లైసెన్స్ రద్దు చేస్థామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం లో డీలర్ల ద్వారా ప్రజలకు సరుకులు పంపిణీకి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారని అన్నారు. పేదల కడుపు నిండా మూడు పూటలా అన్నం తింటున్నారు అంటే టీడీపీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావే ముఖ్య అధ్యుడు అన్నారు. టిడిపిని ప్రజలు జీవితాంతం గుర్తు పెట్టుకుంటారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ప్రజలు జీవితాంతం తెలుగుదేశం పార్టీని గుర్తు పెట్టుకోవాలని కోరారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ,వైసిపి ప్రభుత్వంలో పేదలకు పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని కూడా వివిధ మార్గాల్లో స్మగ్లింగ్ చేసి ప్రజల సొమ్ము దోచుకున్నారని మండిపడ్డారు. టిడిపి ప్రభుత్వం తీసుకొచ్చిన రూ. 2 లకే కిలో బియ్యం ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో నెలలో 15 రోజులు ప్రభుత్వ చౌక ధాన్యపు డీలర్ల ద్వారా ప్రజలకు పంపిణీ చేస్తారని తెలిపారు. వృద్ధుల ,వికలాంగులకు స్వయంగా ఇంటి వద్దకు నిత్యావసర సరకులు అందజేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్లు ,స్థానిక ప్రజాప్రతినిధులు,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు,స్టార్ డీలర్లు , తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ పంపిణీపై ఒక నిఘా

◆ అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి సంచలన ప్రకటన ◆ పాత విధానంలో రేషన్ పంపిణీని ప్రారంభించిన ఎమ్మెల్యే దగ్గుపాటి





**అనంతపురం జూన్ 01 నవభూమి :**రేషన్ పంపిణీపై ఇక నుంచి ఒక గట్టి నిఘా వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నట్లు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రకటించారు. ఇవాళ అనంతపురం నగరంలోని పలు ప్రాంతాల్లో పాత పద్ధతిలో రేషన్ పంపిణీని ఆయన ప్రారంభించారు. నగరంలోని హౌసింగ్ బోర్డ్ లో ఉన్న 91వ రేషన్ దుకాణం, అలాగే హమాలీ కాలనీలోని 96వ రేషన్ దుకాణం, నాయక్ నగర్లోని 38వ రేషన్ దుకాణాలను ప్రారంభించి ప్రజలకు బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, పౌరసరఫరాల శాఖ అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కొందరు వృద్ధులకు నేరుగా ఇంటి వద్దకు వెళ్లి ఎమ్మెల్యే రేషన్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ గత ఐదేళ్లలో వైసిపి పాలనలో రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు దెబ్బతిన్నాయని ఇందులో రేషన్ పంపిణీ కూడా అస్తవ్యస్తంగా మారిందన్నారు. ఇంటి వద్దకే రేషన్ అంటూ ఎండియూ వాహనాలను తీసుకొచ్చి 1600 కోట్ల రూపాయలు ఖర్చు చేశారన్నారు. ఈ ప్రజా సొమ్మును పక్కదారి పట్టిస్తూ ఎక్కడా ఇంటింటికి రేషన్ పంపిణీ చేయకుండా ప్రజలను అవస్థలకు గురిచేశారన్నారు. అంతే కాకుండా ఎప్పుడు రేషన్ వస్తుందో తెలియక చాలామంది పనులు మానుకొని ఇంటి వద్ద వేచి ఉండాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. ఇలా రేషన్ పంపిణీ చేయకుండా పెద్ద ఎత్తున బియ్యాన్ని పక్క రాష్ట్రాలకు, విదేశాలకు ఎగుమతి చేస్తున్న వైనాన్ని కూడా కూటమి ప్రభుత్వం వచ్చాక బయటపెట్టిందన్నారు. ఈ విధానంలో మార్పు రావాలని అక్రమ బియ్యం ఎగుమతులకు చెక్ పెట్టడమే కాకుండా పాత విధానంలో రేషన్ విధానాన్ని పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ఇకనుంచి నెలలో 15 రోజులు పాటు రెండు పూటలా రేషన్ పంపిణీ ఉంటుందన్నారు. దివ్యాంగులు, 65 ఏళ్లు పైబడిన వారికి ఇంటి వద్ద రేషన్ ఇస్తామన్నారు. అర్బన్ నియోజకవర్గంలో ఎక్కడైనా రేషన్ పంపిణీ సక్రమంగా చేయకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. పదేపదే తిప్పుకున్నా లేదంటే తూకాల్లో మోసాలకు పాల్పడినా చర్యలు తప్పవన్నారు. బియ్యం అక్రమ రవాణా ఉన్నట్లు తెలితే అక్కడ డీలర్ షిప్ లు కూడా క్యాన్సిల్ చేస్తామని హెచ్చరించారు. ఈ ప్రభుత్వంలో అవినీతికి తావు లేదని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తర్లపాడులో భారత రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ

◆ బీజేపీ, కూటమి ప్రభుత్వాలపై తీవ్ర విమర్శ ◆ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం ◆ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సైదా



**తర్లపాడు, జూన్ 1 (నవభూమి):** భారత రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ సైదా అన్నారు. తర్లపాడు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బీజేపీ పార్టీ దేశభక్తి ముసుగులో మత విద్వేషాలు రెచ్చగొడుతూ, దేశ ప్రజల ఐక్యతను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగానికి బదులుగా మనుస్మృతిని అమలు చేయాలన్న విధంగా విధ్వంసకర రాజకీయం సాగుతోందని ఆరోపించారు. "ఒక్క వీధికి ఒక రౌడీ, ప్రతి ఇంటికీ ఒక గూండా తయారవుతున్న పరిస్థితి నెలకొంది," అని వ్యాఖ్యానించిన షేక్ సైదా, మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. అంతేగాక, గ్రామాల్లో హిందూ, ముస్లిం, క్రైస్తవుల మధ్య సోదరభావం దెబ్బతిని, మత వైషమ్యాలు పెరిగిపోయాయని, ఇది దేశ ఆర్థికాభివృద్ధికి పెద్ద అడ్డంకిగా మారిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీలు చేపట్టిందని, ఆ ఆదేశాల మేరకు తర్లపాడులో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించామని వెల్లడించారు. అనంతరం రాష్ట్ర రాజకీయాలపై స్పందించిన షేక్ సైదా, టిడిపి, బీజేపీ, జనసేన పార్టీలపై తీవ్ర విమర్శలు చేశారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన ఈ పార్టీల వల్ల రాష్ట్ర ప్రజలు మోసపోయారని, జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన ప్రతిపక్షంగా ఉన్నా ప్రభుత్వాన్ని ప్రశ్నించడంలో విఫలమైందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో షర్మిల సూపర్ సిక్స్ హామీల అమలును డిమాండ్ చేస్తూ ఆమెనే నిజమైన ప్రతిపక్ష నాయకురాలిగా కొనియాడారు. 2014 నుంచి 2024 వరకూ ప్రభుత్వాల మార్పులు జరిగినా, రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, పోలవరం ప్రాజెక్టు, రాజధాని నిర్మాణాలు వాయిదాలు పడుతున్నాయని విమర్శించారు. విభజన హామీలను బీజేపీ నెరవేర్చకపోయినా, టిడిపి, వైఎస్ఆర్సిపి, జనసేన బీజేపీకి లొంగిపోయాయన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ర్యాలీలో మహిళలు, యువకులు, పార్టీ కార్యకర్తలు వందలాదిగా పాల్గొని పార్టీ పథకాలను ప్రచారం చేశారు. ఈ సందర్భంగా షేక్ మహబూబ్ అలీ, షేక్ హుస్సేన్ కలిసి జిల్లా అధ్యక్షుడు షేక్ సైదాను శాలువాలతో సత్కరించారు. రెండున్నర కిలోమీటర్ల మేర నిర్వహించిన ర్యాలీతో తర్లపాడు మండల కేంద్రం సందడిగా మారింది. రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుందని, ప్రజల మద్దతుతో త్వరలోనే తిరిగి అధికారంలోకి వచ్చి రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దుతామని షేక్ సైదా ఆశాభావం వ్యక్తం చేశారు.




## నేడు కొవ్వలిలో సాయంత్రం విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

### తన తండ్రి గొరిపర్తి హరికృష్ణ తృతీయ వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించనున్న గొరిపర్తి వెంకట రామకృష్ణ




**దెందులూరు జూన్ 1 నవభూమి:**దెందులూరు మండలం కొవ్వలి గ్రామానికి చెందిన గొరిపర్తి హరికృష్ణ జ్ఞాపకార్థం తృతీయ వర్ధంతి సందర్భంగా వారి కుమారులు కుటుంబ సభ్యులు గొరిపర్తి వెంకట రామకృష్ణ ఆధ్వర్యంలో జూన్ రెండవ తేదీ సాయంత్రం 5 గంటలకు దెందులూరు మండలం కొవ్వలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలోని యాదవ్ నగర్ కమిటీ హాల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల అవార్డులను, వృద్ధులకు ఆర్థిక భరోసా కల్పించే విధంగా ఆర్థిక సహాయాన్ని అందించే కార్యక్రమం నిర్వహిస్తున్నామని గొరిపర్తి వెంకట రామకృష్ణ తెలిపారు. అమ్మ సోషల్ థాట్ పౌండేషన్ చైర్మన్ కట్టా సత్యనారాయణ ఆధ్వర్యంలో విద్యార్థులకు వృద్ధులకు ప్రతిభా పురస్కారం అవార్డులను ఏలూరు సి.ఆర్.రెడ్డి విద్యాసంస్థల కార్యదర్శి మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ డాక్టర్ ఎం.బి.ఎస్.వి ప్రసాద్ మరియు దెందులూరు మండల విద్యాశాఖ అధికారి శర్మ ,మానవతా విద్యా నిధి కమిటీ చైర్మన్ అలపాటి నాగేశ్వరరావు కొవ్వలి జిల్లా పరిషత్ హై స్కూల్ హెచ్ఎం ఎస్ ఎల్ ఎన్ వి శర్మ తోపాటు పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని కార్యక్రమ నిర్వాహకులు గొరిపర్తి వెంకట రామకృష్ణ తెలిపారు.

## శ్రీరామవరంలో రేషన్ సరుకుల పంపిణీ కార్యక్రమం ప్రారంభించిన తెలుగు యువత అధ్యక్షుడు మోతుకూరి నాని బాబు





**దెందులూరు జూన్ 1 నవభూమి :**తెలుగుదేశం కూటమి ప్రభుత్వం రేషన్ సరుకులు ప్రక్రియను రేషన్ షాపులు ద్వారా అందిస్తుందని దెందులూరు మండల మాజీ వైస్ ఎంపీపీ, దెందులూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మోత్కూరు నాని బాబు అన్నారు. ఆదివారం దెందులూరు మండలం శ్రీరామవరం గ్రామంలో రేషన్ షాపుల ద్వారా బియ్యం పంచదార సరుకులు అందించే కార్యక్రమాన్ని శ్రీరామవరం గ్రామంలో మోత్కూరి శోభన్ బాబు ( నాని) బాబు ప్రారంభించారు. టిడిపి నాయకులు మోత్కూరి లక్ష్మణరావు, తెలియ దేశం పార్టీ సీనియర్ నేత కామిరెడ్డి దత్తుడు , టిడిపి నాయకులు ఉన్నారు.

## పెరుగుగూడెంలో రేషన్ సరుకులు పంపిణీ కార్యక్రమం ప్రారంభించిన మాజీ సర్పంచ్ యలమర్తి శ్రీనివాసరావు

### గ్రామ పార్టీ అధ్యక్షులు పావులూరి దశరథరామయ్య



**దెందులూరు జూన్ 1 నవభూమి:**తెలుగుదేశం కూటమి ప్రభుత్వం రేషన్ సరుకులు ప్రక్రియను రేషన్ షాపులు ద్వారా అందిస్తుందని దెందులూరు మండలం పెరుగు గూడెం గ్రామ మాజీ సర్పంచ్ యలమర్తి శ్రీనివాసరావు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పావులూరి దశరథరామయ్య అన్నారు. ఆదివారం దెందులూరు మండలం పెరుగు గూడెం గ్రామంలో రేషన్ షాపుల ద్వారా బియ్యం పంచదార సరుకులు అందించే కార్యక్రమాన్ని పెరుగు గూడెం గ్రామంలో మాజీ సర్పంచ్ యలమర్తి శ్రీనివాసరావు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పావులూరి దశరథరామయ్య లు ప్రారంభించారు. టిడిపి నాయకులు, టిడిపి నాయకులు ఉన్నారు.

## ప్రారంభమైన రేషన్ డిపోలు



**మాడుగుల జూన్ 2 నవభూమి :**మాడుగుల : మండలం లోని రేషన్ డిపోలు ఆదివారం నుంచి తెరుచుకున్నాయి. మాడుగుల సూపర్ బజార్ లో గలరెండు రేషన్ డిపోలను స్థానిక తహసీల్దార్ కె.రమాదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ మండలం లోని మొత్తం 47 రేషన్ డిపోలు తిరిగి ప్రారంభ మయ్యాయి అని చెప్పారు. ఈ కార్యక్రమం మండల ప్రత్యేక అధికారి వెంకట్రావు , డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మయ్య , సర్పంచ్ ఎడ్ల కళావతి , మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పల రాజు , టీడీపీ మండల అధ్యక్షులు అద్దేపల్లి జగ్గారావు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కారంచేడు ముస్లిం స్మశాన వాటికకు నిధుల కేటాయింపు



**కారంచేడు, జూన్ 1 (నవభూమి)** కారంచేడు గ్రామంలోని ముస్లిం స్మశాన వాటికకు ప్రభుత్వం రూ. 10 లక్షల నిధులు కేటాయించడం పట్ల ముస్లిం మైనారిటీలలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. స్మశాన వాటికకు తగిన ప్రహరీ లేకపోవడంతో చాలా సంవత్సరాలుగా ముస్లిం మైనారిటీలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను దృష్టిలో పెట్టుకుని స్థానిక ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఇటీవల ప్రహరీ నిర్మాణానికి హామీ ఇచ్చారు. తన హామీకి కట్టుబడి ప్రత్యేకంగా చొరవ తీసుకుని నిధుల మంజూరుకు కృషి చేసిన ఆయనకు ముస్లిం మైనారిటీల నుంచి ప్రశంసలు వెల్లువెత్తాయి. ధుల మంజూరు తర్వాత ముస్లిం మహిళలు, మైనారిటీ సంఘాల సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ సీఎం చంద్రబాబు నాయుడు మరియు ఎమ్మెల్యే ఏలూరి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. "జై చంద్రబాబు... జై జై చంద్రబాబు...", "జై ఏలూరి... జై జై ఏలూరి..." అనే నినాదాలతో గ్రామం మారుమోగింది. కూటమి ప్రభుత్వం వర్ధిల్లాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం మైనారిటీ నాయకులు మాట్లాడుతూ, "మాట ఇచ్చినట్లే కార్యక్రమాన్ని అమలు చేస్తున్న ఎమ్మెల్యే ఏలూరి అభివృద్ధి పట్ల చూపిస్తున్న నిబద్ధతకు ఇది నిదర్శనం," అని ప్రశంసలు కురిపించారు. "ఏలూరి మాట ఇచ్చాడు అంటే నమ్మకంగా నెరవేర్చే నాయకుడు," అని వారు పేర్కొన్నారు. ప్రస్తుతం కారంచేడు ప్రాంత ప్రజలు ఈ అభివృద్ధి చర్య పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, గ్రామ అభివృద్ధికి ఇదే విధంగా మరోన్నో కార్యక్రమాలు చేపట్టాలని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## గాలాయగూడెంలో రేషన్ దుకాణాన్ని ప్రారంభించిన గ్రామ పార్టీ అధ్యక్షుడు పూజారి శ్రీనివాసరావు

### సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు పూజారి వెంకటరత్నం నాయుడు



**దెందులూరు జూన్ 1 నవభూమి :**తెలుగుదేశం జనసేన భాజపా కూటమి అధికారంలోకి రాగానే రేషన్ షాపుల ద్వారా బియ్యం పంచదార రేషన్ సరుకులను ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని గాలాయగూడెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పూజారి శ్రీనివాసరావు, సహకార సంఘం బ్యాంకు అధ్యక్షులు పూజారి వెంకటరత్నం నాయుడు అన్నారు. ఆదివారం దెందులూరు మండలం గాలాయగూడెం పంచాయతీ పరిధిలో జాతీయ ఆహార భద్రత పథకం కార్యక్రమంలో భాగంగా రేషన్ సరుకులను లబ్ధిదారులకు అందించే కార్యక్రమాన్ని వారి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మద్దా దయానందరాజు, తెలుగుదేశం పార్టీ నాయి బ్రాహ్మణ సాధికార సమితి దెందులూరు నియోజకవర్గ అధ్యక్షులు కొప్పక వెంకటేశ్వరరావు కొండ, దోరేపల్లి రమేష్ ,పూజారి రాజశేఖర్, పూజారి దుర్గారావు, పూజారి టాగూర్, జనసేన నాయకులు పూజారి సీతారాం, తెలుగుదేశం భాజాపా జనసేన నాయకులు పాల్గొన్నారు.

## జోగన్నపాలెంలో రేషన్ షాప్‌లో సరుకులు పంపిణీ చేస్తున్న సర్పంచ్ పసుమర్తి ప్రభాకర్ రాజేశ్వరి

### సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు డాక్టర్ పసుమర్తి మధు



**దెందులూరు జూన్ 1 నవభూమి :**తెలుగుదేశం జనసేన కూటమి ప్రభుత్వం అన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం పూర్తిస్థాయిలో కృషి చేస్తుందని జోగన్నపాలెం సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు డాక్టర్ పసుమర్తి మధుబాబు, జోగన్నపాలెం గ్రామ సర్పంచ్ పసుమర్తి ప్రభాకర్ రాజేశ్వరిలతో కలిసి రేషన్ షాపుల ద్వారా నిత్యవసర సరుకులు అందించే కార్యక్రమాన్ని డాక్టర్ పసుమర్తి మధుబాబు, ఎంపిటిసి రాంబాబు లతో కలిసి నిర్వహించారు. పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణకు మంచి విద్యకు గుండుగొలను గురజాడ విద్య నికేతన్ మారుపేరు

### అడ్మిషన్లు జరుగుతున్నవి తక్కువ ఫీజుకే నాణ్యమైన విద్య



**దెందులూరు జూన్ 1 నవభూమి** :భీమడోలు మండలం గుండుగొలను పరిసర ప్రాంతాల్లో గురజాడ విద్యా నికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నాణ్యమైన విద్యను క్రమశిక్షణతో కూడిన ఉపాధ్యాయులచే మంచి విద్య బోధన అందిస్తూ దూసుకుపోతుందని గుండుగొలను గురజాడ విద్యానికేతన్ విద్య సంస్థ అధినేత పాతూరి విద్యానంద బాబు అన్నారు. ఆదివారం గుండుగొలను పాత ఆంధ్ర బ్యాంక్ బిల్డింగ్ లోభోగరాజు వారి వీధి గుండు గోలనులో ఉన్న గురజాడ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఆయన మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం నుంచి మా సొంత క్యాంపస్ లోనే క్లాసులు నిర్వహణ చిన్నతనం నుండి చిన్నారులకు అవగాహనతో కూడిన విద్య మంచి వాతావరణంలో ఒత్తిడి లేని విద్య అందిస్తూ డిజిటల్ క్లాస్ రూంలో విద్యా బోధన చేస్తున్నామని అర్హత అనుభవం అంకితభావం ఉన్న ఉపాధ్యాయులచే ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధ చూపుతూ విద్యను అందిస్తున్నామని గత 25 సంవత్సరాలుగా గురజాడ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ గా విద్యను అందిస్తున్నామని అడ్మిషన్లు జరుగుతున్నాయని భీమడోలు గుండుగోలుతో పాటు శివారు గ్రామాల ప్రజలందరూ గురజాడ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సద్వినియోగం చేసుకోవాలని విద్యానంద బాబు కోరారు,

## వెంకటేశ్వర స్వామిని రాజకీయం చేయకండి ఎమ్మెల్యే బండారు



**మాడుగుల జూన్ 2 నవభూమి** :మాడుగుల : నియోజక వర్గం ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి కలి యుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించు కున్నారు. కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకుని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం ప్రపంచానికి దివ్య మూర్తి అయిన శ్రీ తిరుపతి వెంకటేశ్వర స్వామివారిని రాజకీయం చేయకూడదని విజ్ఞప్తి చేశారు. కొండ మీద ఎటువంటి రాజకీయం చేయకూడదని కోరారు. ఇదే తమ నాయకుడు చంద్రబాబు నాయుడు ఆదేశం కూడా అని తెలిపారు.

# గత పాలనలో వైసిపి పెద్దలకే రేషన్ బియ్యం

◆ కూటమి ప్రభుత్వంలో నేరుగా పేదలకు నిత్యావసర సరుకులు ◆ ఇకపై డీలర్ల ద్వారా బియ్యం పంపిణీ
◆ రేషన్ బియ్యం పంపిణీ లో అక్రమాలకు పాల్పడితే డీలర్లపై చర్యలే ◆ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



**అనంత పురం జూన్ 01 నవభూమి :**గత వైసిపి పాలనలో పేదల బియ్యం వైసిపి పెద్దలకే చేరాయని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా వైసీపీ ప్రభుత్వంలో వాహనాల ద్వారా ఇంటింటికి రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పక్కదారి పట్టించిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓడిచెరువు ,అమడ గూరు మండలాల్లో ప్రభుత్వ చౌక ధాన్యపు కేంద్రాల ద్వారా ఆదివారం పేదలకు బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంలో పేదలకు నేరుగా నిత్యవసర సరుకులు అందించే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇకపై డీలర్ల ద్వారా బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతుందని వెల్లడించారు. ఇంటింటికి సరుకుల పేరుతో గత వైసిపి ప్రభుత్వం లో వాహనాలు ఏర్పాటు చేసి పేదల బియ్యాన్ని పూర్తిగా దోచేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో రేషన్ బియ్యం పంపిణీలో అక్రమాలకు తావు లేదని పేర్కొన్నారు. పేదల బియ్యాన్ని సక్రమంగా పంపిణీ చేయని డీలర్ల పై చర్యలు తీసుకుంటామని అలాంటి డీలర్ల లైసెన్సు రద్దు చేస్తామని మాజీమంత్రి హెచ్చరించారు. కూటమి ప్రభుత్వంలో అనేక సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు .కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు చిరకాలం గుర్తు పెట్టుకోవాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓడి చెరువు మండల కన్వీనర్ శెట్టి వారి జయచంద్ర ,మాజీ జడ్పిటిసి పీట్ల ఓబుల్ రెడ్డి , బుక్కపట్నం మండల ప్రధాన కార్యదర్శి కటారు గంగాధర్ ,టీడీపీ నాయకులు తుమ్మల మహబూబ్ బాషా, అంజినప్ప, నిజాం ,జౌళి బాబా,డీలర్లు ఓబుల్ రెడ్డి, రాజారెడ్డి ,కిష్టప్ప ,జాకీర్ ,గంగాధర్ ,సోము ,లక్ష్మీనారాయణ రెడ్డి, ఆమడ గూరు మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి,మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పట్టణ ఉపాధి కల్పన డైరెక్టర్ కాలే నాయక్, కృష్ణమూర్తి , రాజారెడ్డి ,నాగేంద్ర రెడ్డి ,భాస్కర్ , రామచంద్ర ,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే ప్రజలకు సరైన న్యాయం

◆ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సమక్షంలో వైసిపి నుంచి 25 కుటుంబాలు టీడీపీలోకి చేరిక





**అనంతపురం జూన్ 01 నవభూమి :**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధితో పాటు ప్రజలకు సరైన న్యాయం జరుగుతుందనే నమ్మకంతో తెలుగుదేశం పార్టీవైపు చూస్తున్నారని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఆమడగూరు మండలం మహమ్మదా బాద్ లో ప్రభుత్వ చౌక ధాన్యపు కేంద్రం ద్వారా పేదలకు బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ ప్రజల పార్టీ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ లో అభివృద్ధి సాధ్యమని భావించి ప్రజలు టీడీపీకి గత ఎన్నికల్లో పట్టం కట్టారని పేర్కొన్నారు. వైసిపి వల్ల సరైన న్యాయం జరగదనే ఉద్దేశ్యంతో చాలా మంది టీడీపీలోకి చేరుతున్నారని పేర్కొన్నారు. అనంతరం వైసిపి నుంచి సుమారు 25 కుటుంబాలు మాజీ మంత్రి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. మహమ్మదాబాద్ చెందిన అబ్దుల్ రవూఫ్, షేక్షావలి షబ్బీర్ టైలర్ బాబు ఆటో బుజ్జి అబ్దుల్ రెహమాన్ చికెన్ బుజ్జి, ఆసిఫ్ ,బాబ్జాన్ , ఆల్తాఫ్,జామీర్ ,పెద్దబ్బులు కరీం ,బాబ్జాన్ ,మన్సూర్ హుస్సేన్ ,భాష ,ఫరూక్ సోము ,అరుణ తోపాటు పలువురు ముస్లిం కుటుంబాలు చెందిన వైసిపి కార్యకర్తలు మాజీ మంత్రి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. మహమ్మదాబాదులో అనారోగ్యంతో బాధపడుతున్న టిడిపి కార్యకర్తలను మాజీ మంత్రి పరామర్శించి కొంత ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం నిలువురాతి పల్లి క్రాస్ వద్ద పశువుల నీటి తొట్టె ను ప్రారంభించారు. హాలో అక్కడినుంచి కందుకూరి పల్లి లో టిడిపి సీనియర్ నాయకుడు టీడీపీ మాజీ కన్వీనర్ సుబ్బయ్యను పరామర్శించారు. పలు సమస్యలను మాజీ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అందరికీ తప్పకుండా న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమడ గూరు టిడిపి నాయకులు రాష్ట్ర డైరెక్టర్ కాలే నాయక్ మాజీ జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి , కృష్ణమూర్తి,మాజీ కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి,బోదెప్ప , నంజప్ప , తదితరులు పాల్గొన్నారు.

# అడిషనల్ ఎస్పీ విఠలేశ్వర్ పదవీ విరమణ

## అఖండ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీడ్కోలు సభ





**బాపట్ల -నవభూమి :** 40 సంవత్సరాల పోలీస్ సేవకు అంకితమై ఎన్నో అవార్డులు,రివార్డులు అందుకొని శాంతి భద్రత పరిరక్షణకు నిరంతరం రక్షకుడిగా పనిచేసి శభాష్ అడిషనల్ ఎస్పీ విఠలేశ్వర్ అనే విధంగా తన సేవలను పోలీస్ శాఖకు సేవలందించిన అడిషనల్ ఎస్పీకి వీడ్కోలు సభ అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్ ఘనంగా నిర్వహించారు. చిత్తశుద్ధి,విలువలతో సాగిన ఉద్యోగ జీవితానికి సార్థకత వచ్చింది. ప్రతి నిమిషం ప్రజా సేవ కోసం తపించిన మంచి మనిషికి ఆ ప్రజల గుండెల్లోనే స్థానం దక్కింది. అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు, విన్నకోట సురేష్ ఆధ్వర్యంలో రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ విఠలేశ్వరరావు వీడ్కోలు సభ బాపట్ల సాయి గ్రాండ్ కన్వెన్షన్ హాల్ వద్ద ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. విన్నకోట సురేష్ అన్నీ తాన్కె నడిపించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ,జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర మాట్లాడుతూ విధి నిర్వహణలో నిజాయితీ నిబద్ధతకు నిలువెత్తు రూపం రిటైర్డ్ అడిషనల్ ఎస్పి టి.పి విఠలేశ్వర్,డిపార్ట్మెంట్‌లో ఎవరిని అడిగినా చెప్పే అటువంటి పేరే విఠలేశ్వర్ అని ఎమ్మెల్యే అన్నారు. ఆయన రిటైర్మెంట్ జీవితం ఆనందంగా ఆధ్యాత్మికంగా గడపాలన్నారు. అనంతరం విన్నకోట సురేష్ మాట్లాడుతూ విధి నిర్వహణే దైవ స్వరూపంగా మలుచుకుని,తన జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేసిన అడిషనల్ ఎస్పీ విఠలేశ్వరరావు ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు. ఎంత కాలం పని చేశామన్నది కాదని,ఎలా పని చేశామనేదే ప్రధానమని చెప్పారు. పోలీసు డిపార్ట్ మెంట్‌లో నిబద్ధతకు కట్టుబడి పని చేయడం ఎంతో గర్వకారణమని కొనియాడారు. తన వృత్తిలో న్యాయ పథంలో నడిచి ఆదర్శంగా నిలిచారని తెలిపారు. సేవకు శిరోమణిగా,పట్టుదలకు ప్రతిరూపంగా నిస్వార్థంగా సేవ చేసిన ఘనత విటలేశ్వర్ దే అని చెప్పారు. పోలీసు ఖాకీలో గౌరవం నింపారని తెలిపారు. విశ్రాంత జీవితాన్ని కూడా ప్రజా సేవ కోసం వెచ్చించాలనుకోవడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డిఎస్పి రామాంజనేయ లు,జిల్లా స్పెషల్ బ్రాంచ్ సీఐ నారాయణ,సిఐడి డిఎస్పి లక్ష్మయ్య,పట్టణ సీఐ రాంబాబు తదితర పోలీస్ అధికారులు,అఖండ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు జివిఎల్ మోహన్ గౌడ్,ఫౌండేషన్ సభ్యులు,నరాల శెట్టి ప్రకాష్‌రావు,లాయర్ వినుకోట సత్యప్రసాద్,ఆడిటర్ చాపల సుబ్రహ్మణ్యం,కారుమూరి ఆంజనేష్, పసుపులేటి మహేష్,జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి



**బాపట్ల - నవభూమి :** ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ కారు నడిపేవారు సీట్ బెల్ట్ ధరించాలని ఎస్సై చంద్రావతి అన్నారు. ఆదివారం పట్టణంలోని పాత బస్ స్టాండ్ సెంటర్లో వాహనల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాహనాలకు సంబంధించి తీసుకోవాలని ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపేతే కఠిన చర్యలు



**బాపట్ల - నవభూమి :** కర్లపాలెంలో జాతీయ రహదారి పై కర్లపాలెం ఎస్సై రవీంద్ర వాహన తనిఖీలు నిర్వహించిరు . ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్, కారు నడిపేవారు సీట్ బెల్ట్ ధరించాలన్నారు. వాహనాలు నడిపేవారు ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయనవెంట సిబ్బంది ఉన్నారు.

## వేగివాడలో రేషన్ సరుకులు అందిస్తున్న టిడిపి యువనేత గౌడ్ సంఘం

### దెందులూరు నియోజకవర్గం అధ్యక్షులు కొనకళ్ళ శివమణి గౌడ్





**దెందులూరు జూన్ 1 నవభూమి :**తెలుగుదేశం ప్రభుత్వం రేషన్ వ్యవస్థ బలేపేతం చేసేందుకు రేషన్ డీలర్ల ద్వారా బియ్యం సరుకులను అందిస్తుందని తెలుగుదేశం పార్టీ యువనేత, గౌడ్ సంఘం దెందులూరు నియోజకవర్గ అధ్యక్షులు కొనకళ్ళ శివ మణి గౌడ్ అన్నారు. ఆదివారం దెందులూరు నియోజకవర్గంలోని పెదవేగి మండలం వేగివాడ గ్రామంలో దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ గారి ఆదేశాలమేరకు రేషన్ షాప్ ను స్థానిక టిడిపి నేతలతో కలిసి శివమణి గౌడ్ రేషన్ షాపులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు విజ్ఞాన బండాగారాలు వాటిని విద్యార్థులు సక్రమంగా వినియోగించుకోవాలి

### పెదపాడు గ్రంథాలయ పాలకుడు జాన్ బాబు



**దెందులూరు జూన్ 1 నవభూమి ::**పెదపాడు శాఖా గ్రంథాలయం నందు ఉచిత వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా ఆదివారం విద్యార్థిని విద్యార్థులకు రిసోర్స్ పర్సన్ కుమారి నీలాద్రి నాగపావని లోకమాన్య"బాలగంగాధర్ తిలక్" జీవిత చరిత్రను విపులంగా తెలియపరచి, ఈయన ది:23/07/1856లో జన్మించినారు,ది:01/08 1920లో మరణించినారని, ఈయన జాతీయవాది, సంఘసంస్కర్త,భరత జాతీయెద్యమ పితగా పేర్కొంటారు. అతను జాతీయ ఉద్యమాన్ని కొత్త పుంతలు తొక్కించాడు దేశవ్యాప్తంగా సామాన్య ప్రజల్ని ఆ ఉద్యమంలో పాల్గొనేటట్లు చేయడంలో అతను చెప్పుకోదగిన పాత్ర పోషించాడు,అందుకే ఆయనను భారతదేశంలో బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రేగిన అశాంతికి మూలకారకుడిగా భావిస్తారు. ఈయనకు "లోకమాన్య"అని బిరుదు కలదు. భారత స్వాతంత్రోద్యమ మూలకర్తలుగా పేరుగాంచిన లాలా లజపతిరాయ్, బాలగంగాధర్ తిలక్,బిపిన్ చంద్రపాల్ త్రయంలో ఈయన ఒకడు అని కొనియాడారు. అనంతరం శ్రీ మాధురి రచించిన "గుణవంతుని సలహాలు" అనే పుస్తకం నుండి గుణవంతుడు ఎలా ప్రవర్తిస్తాడు అనే విషయమై విద్యార్థులచే చదివించడం, కథల చెప్పించడం,పుస్తక సమీక్ష చేయించడం జరిగినది. తరువాత నృత్య శిక్షణలో భాగంగా బాలబాలికల చేత డాన్స్ నేర్పించి వారితో చేయించడం జరిగినది. ఈ కార్యక్రమమునకు 10 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గ్రంథాలయ అధికారి శ్రీ దుగ్గిపోగు జాన్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించుట జరిగినది. పాల్గొనిన విద్యార్థిని విద్యార్థులకు స్నాక్స్ పంచిపెట్టడం జరిగినది అని జాన్ బాబు తెలియజేశారు.

## దెందులూరు హైసల్ హెచ్‌ఎం వడ్లపట్ల విజయకుమార్‌కు పలు ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు

**దెందులూరు జూన్ 1 నవభూమి :**దెందులూరు శ్రీమతి గారపాటి హైమావతి దేవి ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులుగా విధులలో చేరిన శ్రీ వడ్లపట్ల విజయ్ కుమార్ కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈయన గతంలో రాచూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పనిచేశారు, ప్రధానోపాధ్యాయుల బదిలీల్లో భాగంగా దెందులూరు ఉన్నత పాఠశాలకు ప్రధానోపాధ్యాయులుగా వచ్చి ఉన్నారు. పాఠశాల సిబ్బంది శ్రీనివాసరావు భాస్కర్ ప్రసాద్ సాయిరాం ఆశీర్వాదం గొల్లపూడి వెంకటేశ్వరరావు ప్రభుపాల్ వెంకటేష్ పద్మ గణేష్ గణేష్ ఉపాధ్యాయులు నూతనముగా విధులలో చేరినటువంటి శ్రీ వడ్ల పట్ల విజయ్ కుమార్ కి స్వాగతం పలుకుతూ పుష్ప మాలలతో బొకేలతో శాలువాలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లారెడ్డి బాలాజీ. పలు ఉపాధ్యాయులు ఉన్నారు. ఈ సందర్భంగా దెందులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం గా బాధ్యతలు చేపట్టిన వడ్లపట్ల విజయకుమార్ మాట్లాడుతూ విద్య వ్యవస్థ బలోపేతానికి దెందులూరు హైస్కూల్ బలోపేతానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని వడ్లపట్ల విజయకుమార్ అన్నారు.



# పెంచలయ్య సేవలు ఆదర్శం: కొండ్రెడ్డి

నెల్లూరు,ఏప్రిల్ 1,(నవభూమి)::ఉపాధ్యాయ వృత్తిలో బొడ్డు పెంచలయ్య నిర్వహించిన సేవలు ఆదర్శనీయమని నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి కొనియాడారు.ఆదివారం నెల్లూరు నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ఏనుగు సుందరరామిరెడ్డి కళ్యాణ మండపంలో బొడ్డు పెంచలయ్య పదవీ విరమణ మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి పాల్గొని.. పలు అధికారులు,ఉపాధ్యాయులు, బంధుమిత్రులు పాల్గొని.. ఉద్యోగ పదవి విరమణ చేసిన బొడ్డు పెంచలయ్యకు పూలమాలలు వేసి.. శాలువాలతో ఘనంగా సత్కరించి.. వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బొడ్డు పెంచలయ్య 37 సంవత్సరాల పాటు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి.. విద్యాశాఖకే ఆయన మంచి పేరు తీసుకుని వచ్చారని పలువురు కొనియాడారు.ఈ సందర్భంగా నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ 37సంవత్సరాల పాటు ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగి.. నేడు పదవీ విరమణ చేసిన బొడ్డు పెంచలయ్య సేవలను ప్రశంసించారు.పదవి విరమణ అనంతరం సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఆయన కుటుంబ శేష జీవితాన్ని కొనసాగించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.పెంచలయ్య పదవి విరమణ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ



నాయకులు పాశం శ్రీనివాస్,సిహెచ్ హరిబాబు యాదవ్,వైవి రెడ్డి,శ్రీధర్ బాబు,పేర్నాటి కోటేశ్వర రెడ్డి షేక్ అల్లాబక్షు తదితరులు పాల్గొన్నారు.

## పులివెందులలో మెడికల్ కాలేజీని పరిశీలించిన వైసిపి మహిళా నేత శ్యామల



**అనంత పురం జూన్ 01 నవభూమి :**పులివెందులలోని వైసీపీ ప్రభుత్వం జగన్ మోహన్ రెడ్డి హయాంలో దాదావు 530 కోట్లు వ్యయంతో తో నిర్మించిన మెడికల్ కాలేజీనీ పరిశీలించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆరె శ్యామల.వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలోని ప్రతి ఊరిని అభివృద్ధి బాటలో నడిపించారు. అందులో ఇది కేవలం ఒక ఉదాహరణ మాత్రమే.వైయస్ జగన్ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు ఎంత మేలు చేసాడు అనే విషయాన్ని రాష్ట్ర వ్యాప్యంగా ప్రజల దృష్టికి తీసుకుపోయేందుకు మొదటి అడుగు వేయడం జరిగింది.. మొదటిగా పులివెందులలోని వేంపల్లి లో గండి ఆంజనేయస్వామిని దర్శించి అనంతరం పులివెందులలోని జగన్ ప్రభుత్వంలో నిర్మించిన మెడికల్ కాలేజీ ప్రాంతాన్ని పరిశీలించారు..వందలాది కోట్ల ఖర్చుపెట్టి బిల్డింగులు నిర్మిస్తే దేనికి పనికిరాకుండా చేస్తున్నా కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు..వైసిపి ప్రభుత్వంలో 100 మెడికల్ సీట్లు అడిగితే కేంద్ర ప్రభుత్వం 50 సీట్లు మంజూరు చేసింది,మంజూరు చేసిన 50 మెడికల్ సీట్లను కూడా టిడిపి ప్రభుత్వం నిర్లక్ష్యం చేసి వెనక్కి పంపించడం జరిగింది..టిడిపి ప్రభుత్వం కేవలం ఎక్కడ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుంది అనే కారణంతో నిర్లక్ష్యం చేసారు, ఇప్పటికైనా ఆగిన పనులను వెంటనే పూర్తి చెయ్యాలని డిమాండ్ చేసారు.

## అట్టహాసంగా సంహిత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం

### ముఖ్య అతిథిగా పాల్గొని హాస్పిటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే దగ్గుపాటి





**అనంతపురం జూన్ 01 నవభూమి :**అనంతపురం నగరంలోని సాయి నగర్ 3వ క్రాస్‌లో నూతనంగా ప్రారంభించిన సంహిత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతపురం ఎమ్మెల్యే శ్రీ దగ్గుపాటి ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై, రిబ్బన్ కటింగ్ చేసి, జ్యోతి ప్రజ్వలనతో హాస్పిటల్‌ను అధికారికంగా ప్రారంభించారు. అనంతపురం డి ఎం హెచ్ ఓ డాక్టర్ ఈబీదేవి, కాంగ్రెస్ నేత దాదా గాంధీ, తదితరులు పాల్గొన్నారు. ఈ హాస్పిటల్ ప్రారంభం ద్వారా అనంతపురం ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని, స్థానిక వైద్య రంగంలో ఒక ముఖ్యమైన అడుగుగా పరిగణించబడుతోందని ఆసుపత్రి యాజమాన్యం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కొనంకి గంగారామ్, సంహిత హాస్పిటల్ డైరెక్టర్లు డిఆర్ రవి, శ్రీనివాస్, శాలి, దాదా గాంధీ, జీఎస్ ప్రసాద్, మోహన్ జార్జ్, మాథ్యూస్, జార్జ్, జవహర్, భాషా సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోంది

◆ వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడాం ◆ కూటమి ప్రభుత్వంలో ల్యాండ్, శ్యాండ్ లిక్కర్ మాఫియా జరుగుతోంది ◆ సూపర్ సిక్స్ పథకాలకు చంద్రబాబు చరమగీతం పాడారు

**అనంతపురం జూన్ 01 నవభూమి బ్యూరో :**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేయకుండా రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అనుసరిస్తున్నారని, గతంలో టిడిపి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం ఇంతవరకు అమలు చేయలేదని సూపర్ సిక్స్ పథకాలకు చరమగీతం పాడారని ,చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చిన ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చలేదని ప్రజలను మోసం చేయడంలో చంద్రబాబు దిట్ట అని వైసిపి నేత రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించారు. వైఎస్సార్‌సిపి అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు ఈనెల 4న రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టే 'వెన్నుపోటు' దినంను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆదివారం అనంతపురం జిల్లా కేంద్రంలోని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వెన్నుపోటు దినం పోస్టర్లను మాజీ ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి తో పాటు వైసిపి నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైసిపి నేత మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ... ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసగించారనే బాధ, వెన్నుపోటుకు గురవుతున్నామని భావిస్తున్న తరుణంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 'వెన్నుపోటు'దినంకుపిలుపునిచ్చారన్నారు.ఆరోజు రాప్తాడులో నియోజకవర్గ వ్యాప్తంగా బాధితులు, ప్రజలను కలుపుకొని కార్యక్రమం ఏర్పాటు చేస్తాము. అమ్మ ఒడి ,ఆసరా, రైతు భరోసా, చేయూత, నేతన్ననేస్తం తదితర పథకాలతో లబ్ధి పొందిన వారు రాప్తాడు నియోజకవర్గంలో వేలాదిమంది ఉన్నారు. వారికి ఈరోజు ఎలాంటి దిక్కూలేకుండా పోయింది. జగనన్న ఉన్న సమయంలో ప్రతినెలా ఏదో ఒక పథకం ద్వారా డబ్బులు వచ్చేవి. కుటుంబ అవసరాలు జరిగేవి. వ్యవసాయం భారం అయ్యేదికాదు. నేతన్నలకు ఊతం ఇచ్చారు. మహిళలకు సాధికారత చూపించారు. విద్యార్థులకు ఉన్నత చదువులు ఉచితంగా చదివించారు. అలాంటి జగనన్నను చేజేతులా పోగొట్టుకుని ఈరోజు బాధపడుతున్నామని ప్రజలు చెబుతున్నారు. ఈ రోజు వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ అయిన చంద్రబాబు ప్రభుత్వంలో ప్రజలు పథకాల కోసం ఎదురుచూస్తున్నారు. గతేడాది కాలంలో రాష్ట్రంలో 390 మంది వైఎస్సార్‌సిపి నాయకులు, కార్యకర్తలను హత్య చేశారు. మరో 376 మందిపై హత్యాయత్నాలు చేశారు. అరాచకంగా బీహార్‌ను తలదన్నేలా పరిపాలన సాగుతోందంటూ డిల్లీలో కూడా గళం ఇప్పే పరిస్థితి దాపురించింది. వైఎస్సార్‌సిపి కార్యకర్తలపై 2466 అక్రమ కేసులు బనాయించారు. అలాగే 500 మందిని జైల్లో పెట్టారు. 440 మంది సోషల్ మీడియా కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టారు. వీరిలో 79 మందిని జైళ్లకు పంపారు. మొన్న జరిగిన దగానాడులో వికటహాసాలతో లోకేష్ బాబు ఇవే చెప్పాడు. అదేదో పెద్ద పాలేగాడు అనుకుంటున్నాడు.





మా జగనన్న మనసున్న మారాజు కాబట్టి ఆరోజు మాలాంటివారి చేతులు కూడా కట్టేశాడు. శాంతిభద్రతల కాపాడే విషయంలో పారదర్శకత పాటించాలంటూ ఐపీఎస్‌లకు చాలా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మేమంతా ఆయన అడుగుజాడల్లోనే వెళ్లాము. ఎన్నికలు జరిగేవరకే రాజకీయాలు అని అవి ముగిసిన తర్వాత అందరూ ఒకటేని భావించామన్నారు. ఓటమి బాధలో టిడిపి వాళ్లు రెచ్చగొట్టే ప్రయత్నాలు చేసినా ప్రతిస్పందించొద్దని తాను మెసేజ్ చేస్తూ ఆడియో విడుదల చేశా. ఇది మా నైజం...మా విధానం%ౌ%!నిజంగా మీ ఎమ్మెల్యే లు మాలాగా గడప గడపకూ తిరగగలుగుతారా ఇంటింటికీ వెళ్లే ధైర్యం ఉందా సిగ్గుండాలి. ఓట్లు వేసినదానికి కనీసం విశ్వాసం చూపించాలనే ఇంకితజ్ఞానం ఉండాలి. ఇంటింటికీ అన్ని లక్షలు, ఇన్ని లక్షలు వస్తాయని ఇచ్చిన బాండ్లు ఏమయ్యాయి. అమాయక ప్రజలను వంచించారు..!మీరు చేసిన ఫైబర్‌నెట్, లిక్కర్ నేరాలు, స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం, అమరావతి ఇన్నర్ రింగ్‌రోడ్డు స్కాం, ఐటీ అసైన్డ్‌మెంట్, స్యాండ్ మైనింగ్ స్కాంల గురించి ప్రజలు మరిచిపోవాల, సంబంధిత విచారణ ఏజెన్సీలు మరిచిపోవాలని మా ప్రభుత్వంపై దుమ్మెత్తిపోసే కార్యక్రమం చేస్తున్నారు. తప్పుడు ప్రచారం చేస్తున్నారు.మా ప్రభుత్వంలో పెద్దోళ్ల జేబుల్లోకి డబ్బులు పోలేదు. కాబట్టే మేము ఓడిపోయాం. పేదల జేబుల్లోకి పోయాయి. మేము కాని, మా కార్యకర్తలను కాని సంపాదించుకునే మార్గాలు లేకపోయాయి. జగనన్న ప్రతి రూపాయికి లెక్కలు కట్టి ఖర్చు చేశారు. రాష్ట్ర ఖజానాకు తూట్లు పడకుండా కాపాడారు. మీరు చేస్తోంది ఈరోజు శాండ్ మాఫియా, ల్యాండ్ మాఫి, లిక్కర్ మాఫియా, అమరావతి భూ మాఫియా నడుస్తున్నాయి.టిడిపి కార్యకర్తలకు కూడా బెల్ట్‌షాపులు మినహా ఇచ్చిందేమీ లేదు. ఎమ్మెల్యే బ్రాంది షాపుల్లో సీసాకు పది రూపాయలు, చికెన్‌సెంటర్లలో కేజీ చికెన్‌కు పది రూపాయల కమిషన్ పెట్టుకున్నారు. ఇసుక అడ్డగోలు దోపిడి. ప్రజల జేబులకు చిల్లులు పెట్టి మీ జేబులు నింపుకుంటున్నారంటే ఇంతకంటే వెన్నుపోటు ఏముంటుంది. ప్రజల్లో ఇదే చర్చ జరుగుతోంది. రెడ్‌బుక్ రాజ్యాంగం అనేది మా పార్టీ నాయకులు, కార్యకర్తలకు పరిమితం చేయలేదు. ఐఏఎస్, ఐపీఎస్‌లను కూడా రెడ్‌బుక్ రాజ్యాంగం వదలలేదు. దొంగతనాలు చేస్తూ దోపిడీలు చేస్తూ బయటికి దొంగదొంగ అని అరుస్తున్నారు. జగనన్నమీద తప్పుడు కేసులు పెట్టాలని చూస్తున్నారు. ఆయనపై కేసులు పెట్టి బయట తిరగగలుగుతారా? తిప్పులాడిచ్చి కొడతారు మిమ్మల్ని. ఆ తరుణం ఎంతోదూరం లేదు. ఈసారి మీ కార్యకర్తలు కూడా మీకు పనిచేసే పరిస్థితి ఉండదు.గత ఐదేళ్లలో జగనన్న ఇచ్చిన ప్రతి పథకమూ లబ్ధిదారుల ఇళ్లకు చేరింది. ఆడబిడ్డలను అన్యాయం చేశారు. ఆ ఉసురు తగులుతుంది.20 లక్షలు ఉద్యోగాలు అని చెప్పి ఇప్పటిదాకా ఒక్క ఉద్యోగమూ ఇవ్వలేదు. దావూస్‌కు వెళ్లినా, మరోచోటుకు వెళ్లినా ఉత్తచేతులతో రావడం తప్ప ఉపయోగం లేదు. అనవసరంగా ఫ్లయిట్ చార్జీలు తప్పితే రాష్ట్రానికి ఉపయోగం లేదు. అమరావతికి ఎవరూ పెట్టుబడులు పెట్టేందుకు కూడా ముందుకు రావడం లేదు. దీన్ని మళ్లీ జగన్‌పైకి నెడుతున్నారు. మళ్లీ జగన్ వస్తాడనే భయంతో పెట్టుబడులు పెట్టేందుకు ఎవరూ ముందుకు రావడం లేదంటూ తప్పుడు కూతలు కూస్తున్నారు..ప్రజలను వంచించిన చంద్రబాబు ఆయన కొడుకుకు మాత్రం మేలు చేశాడు. మంత్రులు, ఎమ్మెల్యే లు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులందరూ ఆయన కొడుకు వద్దకు వెళ్లాలి. కాపులకు, అభిమానులకు పవన్‌కళ్యాణ్ వెన్నుపోటు పొడిస్తే, ఆయనకు చంద్రబాబు వెన్నుపోటు పొడిచాడు. శాశ్వతంగా సమాధయ్యేందుకు సిద్ధంగా ఉండండి..లింగమయ్య హత్య జరిగిన తర్వాత ఆయన కుటుంబాన్ని పరామర్శించేందుకు జగనన్న వస్తే...ఆసమయంలో పోలీసుల భద్రతా వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు మాపై నిందలు వేశారు. జగనన్న భద్రత కంటే కూడా అక్కడికి వచ్చే అభిమానులను అడ్డుకునేందుకే పోలీసులు డ్యూటీలు చేశారు. చివరకు నేనే మైకు తీసుకుని కంట్రోల్ చేసే ప్రయత్నం చేశాను. మొత్తం మీద జగన్మోహన్ రెడ్డి హత్యకు కుట్ర చేశారు. ఆయనను హెలిక్యాప్టర్ నుంచి దిగనీయమని ఒకామె చెబుతోంది. ఇళ్లల్లోకి దూరి కొట్టిచ్చుకునే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి..జెడ్పి చైర్మన్, ఎంపిపి కార్యాలయాల్లో జగనన్న ఫొటో కనిపించకూడదు. జగనన్న ఫొటో చూస్తేనే ఉచ్చ పోసుకుంటున్నారు. రేప్పొద్దున జగనన్న సైనికులు చేపట్టే కవాతు ఎలా ఉంటుందో ఊహించుకోండి. రెడ్‌బుక్‌లో లోకేష్ రాసిండొచ్చు...ఇక్కడ ప్రతి కార్యకర్త ఒక బుక్ రాసుకుంటాడు జాగ్రత అని హెచ్చరించారు.

# ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వ వైఫల్యం

◆ జూన్ 4న 'వెన్నుపోటు దినం'ను విజయవంతం చేయాలి ◆ ప్రజలను భాగస్వామ్యం చేసుకుని నిరసన ర్యాలీ ◆ వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టీకరణ



**అనంతపురం జూన్ 01 నవభూమి బ్యూరో :**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావస్తున్నా ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా అమలు చేయలేదని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. కేవలం ప్రచార ఆర్భాటం తప్పితే సంక్షేమం, అభివృద్ధి ఎక్కడా కానరావడం లేదన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చంద్రబాబు ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందని మండిపడ్డారు. జూన్ 4వ తేదీన నిర్వహించనున్న 'వెన్నుపోటు దినం'కు సంబంధించి ఆదివారం నగరంలోని ఏ%-%7 కన్వెన్షన్‌లో ప్రజాప్రతినిధులు, వైసీపీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, నగర కమిటీలు, అనుబంధ సంఘాల్లోని నాయకులు, కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకు.. తొలి సంతకాలకు వన్నెతెచ్చిన నాయకులు వైఎస్ రాజశేఖరరెడ్డి, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని అన్నారు. చంద్రబాబు ఇప్పటి వరకు నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా అయ్యారని.. హామీలు ఇవ్వడం, కాలయాపన చేయడం ఆయనకు ఆనవాయితీగా మారిందన్నారు. గత ఎన్నికల్లో సూపర్ సిక్స్ హామీలే కాకుండా 18 ఏళ్లు నిండిన మహిళలకు ప్రతి నెలా రూ.1500 ఇస్తామని చెప్పారన్నారు. 50 ఏళ్లకే పింఛన్ అందిస్తామన్న హామీని కూడా అమలు చేయలేదన్నారు. కేవలం పింఛన్లు మాత్రమే పంపిణీ చేస్తున్నారని, అందులో కూడా 11 నెలల్లో 3 లక్షలకు పైగా పింఛన్లకు కోత పెట్టారన్నారు. వైసీపీ హయాంలో 1.30 లక్షల మంది సచివాలయ ఉద్యోగాలు కల్పించామన్నారు. 2.50 లక్షలకు పైగా వాలంటీర్లను పెట్టి ప్రతి సంక్షేమ పథకాన్ని నేరుగా ప్రజలకు అందేలా చూశామన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన చంద్రబాబు.. సంపద సృష్టి జరిగితేనే ఇస్తామనే ధోరణిలో వెళ్తున్నారని తెలిపారు.వ్యవస్థలను అడ్డుపెట్టుకుని అరాచకాలుఅధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా పేదల కోసం ఆలోచించే పార్టీ వైఎస్ఆర్‌సీపీ అని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. కూటమి ఏడాది పాలన అరాచకాలతో నిండిపోయిందన్నారు. వ్యవస్థలను హస్తగతం చేసుకుని వైసీపీ శ్రేణులే లక్ష్యంగా అక్రమ కేసులు బనాయిస్తున్నారి మండిపడ్డారు. గతంలో మద్యం అమ్మకాల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరితే.. ఇప్పుడు ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించి మద్యం దందా చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేల ఆధ్వర్యంలోనే మద్యం మాఫియా కొనసాగుతోందని తెలిపారు. మద్యం షాపుల నుంచి ప్రతి నెలా ముడుపులు అందుతున్నాయని అన్నారు. కూటమి వైఫల్యాలు, దోపిడీని ప్రశ్నించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.సంక్షేమం ఎక్కడ? అభివృద్ధి జాడేది?చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక సంక్షేమం ఎక్కడుంది? అభివృద్ధి జాడేది? అని అనంత ప్రశ్నించారు. వైసీపీ హయాంలో అనంతపురంలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఇప్పుడు ఉపాధి నిధులతో మినహా ఎక్కడైనా అభివృద్ధి పనులు జరుగుతున్నాయా? అని అన్నారు. గత ప్రభుత్వంలో మంజూరైన పనులే ఇప్పుడు చేస్తున్నారని గుర్తు చేశారు. కూటమి పాలనలో ప్రచారం తప్పితే అభివృద్ధి లేదన్నారు. మహానాడుకు జనాన్ని తరలించాలని అనంతపురంలో ఓ టీడీపీ నాయకుడు సచివాలయ ఉద్యోగిని ఎంతగా దుర్భాషలాడారో అందరూ విన్నారన్నారు. ఈ ప్రభుత్వంలో పార్టీ కార్యక్రమాలకు ప్రజలను సమీకరించడానికి అధికారులను వాడుకుంటున్నారన్నారు.జూన్ 4న 'వెన్నుపోటు దినం' నిరసన ర్యాలీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ జూన్ 4వ తేదీన ఉదయం 10 గంటలకు అనంతపురంలోని పాతూరులో ఉన్న



చెన్నకేశవస్వామి దేవాలయం వద్ద నుంచి 'వెన్నుపోటు దినం' నిరసన ర్యాలీ ప్రారంభం అవుతుందని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. గాంధీ విగ్రహం, పవర్ ఆఫీస్ మీదుగా కలెక్టరేట్ వరకు ర్యాలీ కొనసాగుతుందని.. ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలను చైతన్యం చేసి నిరసన కార్యక్రమంలో భాగస్వాముల్ని చేయాలన్నారు. వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబువెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు అని వైసీపీ అనంతపురం పార్లమెంట్ పరిశీలకులు నరేష్ రెడ్డి తెలిపారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా మాయమాటలు చెప్పడం.. అధికారంలోకి వచ్చాక దాటవేయడం చంద్రబాబుకే చెల్లని అన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందిన విషయాన్ని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వైసీపీ హయాంలో అమలు చేసిన పథకాలన్నింటినీ రద్దు చేశారన్నారు. చంద్రబాబు చేస్తున్న మోసాలపై గళమెత్తుదామని, జూన్ 4న వెన్నుపోటు దినం నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పోరాటాలు, చైతన్యానికి అనంతపురం మారుపేరు అని గుర్తు చేశారు. పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికీ తప్పకుండా గుర్తింపు ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం 'వెన్నుపోటు దినం' ర్యాలీకి సంబంధించి పోస్టర్లను ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు విడుదల చేశారు.

# పేదల సంక్షేమమే కూటమి లక్ష్యం

◆ కోనసీమ పర్యటనలో సీఎం చంద్రబాబు
◆ సకాలంలో.పింఛన్లు ఇచ్చి ఆదుకుంటున్నాం
◆ దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీలోనే పెన్షన్లు ఇస్తున్నా

**అమలాపురం. మే31.( కోనసీమ నవభూమి ప్రతినిధి)** కూటమి ప్రభుత్వం పేదల పక్షమని తమ లక్ష్యం వాటిని ఆదుకోవడమేనని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. పేదలను ఆదుకునేందుకు వీలుగా పెన్షన్ మొత్తాన్ని పెంచడమే కాకుండా సకాలంలో అందిస్తున్నామని అన్నారు. దేశంలో ఎక్కడా ఇలాంటి సౌకర్యం లేదన్నారు . అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని చేయ్యేరిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం పర్యటించారు కాట్రేనికోన మండలం చెయ్యేరులో లబ్ధిదారులకు సీఎం స్వయంగా పెన్షన్లు పంపిణీ చేశారు. నేరుగా ఉపాధి హామీ చెరువు పనులను వాళ్లతో స్వయంగా పరిశీలించారు. అనంతరం ప్రజా వేదిక సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఒక్కరోజు ముందుగానే రాష్ట్రంలో పెన్షన్లు పంపిణీ చేశామని ఉపాధి కూలీలకు పని ప్రదేశాల్లోనే పెన్షన్లు ఇస్తున్నామని అన్నారు ఇది పేదల కోసం ప్రభుత్వం పని చేసే తీరు అని అన్నారు హామీ ఇచ్చిన ప్రకారం అధికారంలోకి రాగానే పెన్షన్లు 3000 నుంచి 4 వేలకు పెంచామన్నారు 64 లక్షల మందికి ప్రతి నెల పెన్షన్లు అందిస్తున్నామన్నారు రాష్ట్రంలో ఇప్పటికే 90% పెన్షన్లు పంపిణీ పూర్తయినట్లు వెల్లడించారు త్వరలో సంక్షేమ క్యాలెండర్ విడుదల చేస్తున్నామని రేషన్ వాహనాలు పేరుతో అరాచకం చేశారని మండిపడ్డారు జూన్ 1 నుంచి రేషన్ షాపుల్లో బియ్యం సరఫరా చేస్తున్నట్లు తెలిపారు పేరుకు మాత్రమే డోర్ డెలివరీ అని ఆ బియ్యాన్ని అక్కడే తీసుకుని కాకినాడ పోర్ట్ కి ఎగుమతి చేశారని ఆరోపించారు గత ప్రభుత్వంలో మాఫియా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు రాష్ట్రానికి నేర చరిత్రలు వచ్చారని దానికి రాజకీయంతుడిగారని వాక్యాలు చేశారు ఆర్థిక ఉగ్రవాదుల సమాజాన్ని అతలాకుతలం చేయాలని అనుకుంటున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేర్కొన్నారు యాడాదిలోనే కూటమి ప్రభుత్వం పేదలకు కనీవినీ ఎరగని రీతిలో సహాయం చేసిందన్నారు పెన్షన్ల కోసం 34 వేల కోట్ల ఇచ్చామని తెలిపారు దేశంలో ఎక్కడా తమ ప్రభుత్వం ఇచ్చినట్లు ఫంక్షన్లో ఇవ్వడం లేదని అన్నారు మంత్రులు ఎమ్మెల్యేలు అధికారులు పేదల కోసం ఆలోచించాలన్నారు భగవంతుడు కనికరిస్తే భవిష్యత్తులో ఫంక్షన్లో పెంచుతామని ప్రకటించారు గత వైసిపి ప్రభుత్వం వితంతు పింఛన్లు ఇవ్వలేదని తాము వచ్చాక 71.380 మందికి పెన్షన్లు ఇచ్చామన్నారు ధనిక రాష్ట్ర మహారాష్ట్రలో ఫంక్షన్లో 1000 తెలంగాణ లో 2500 మాత్రమే పెన్షన్లు ఇస్తున్నారని అన్నారు అధిక పెన్షన్లు ఇచ్చి ఏకైక రాష్ట్రం ఏపీ అని తెలిపారు మూడు నెలల పెన్షన్ ఒకేసారి తీసుకునే అవకాశం ఇచ్చామన్నారు మెగా డీఎస్సీ తో ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామన్నారు రాష్ట్రంలో ఐదు లక్షల మంది వర్క్ ఫ్రం




హెూం కింద ఉద్యోగం చేస్తున్నారన్నారు ఉచిత సిలిండర్ల కోసం నాలుగు నెలలకు ఒకసారి అకౌంట్లో డబ్బులు జమ అవుతున్నాయి అన్నారు 12 వేల కోట్ల రాష్ట్రంలో రోడ్లు రిపేరు చేశామన్నారు 2%శీ%3 అన్నా క్యాంటీన్లో. భోజనం అందిస్తున్నామన్నారు 16 74 కోట్లు పాతదాన్యం బకాయిలు చెల్లించమని తెలిపారు నియోజవర్గంలో పదివేల సోలార్ కనెక్షన్లు ఏర్పాటు చేయకపోతే ఎమ్మెల్యే పవర్ కట్ చేస్తామని హెచ్చరించారు గంజాయి డ్రగ్స్ చాలా ప్రమాదకరమన్నారు వైసీపీ ప్రభుత్వంలో విచ్చలవిడిగా లభ్యం అయ్యాయని మండిపడ్డారు సాటిలైట్ డ్రోన్ ద్వారా గంజాయినిర్మాణ చేస్తున్నామన్నారు స్కూల్ తెరిచేలోగా ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లివందనం ఇస్తామని మరోసారి స్పష్టం చేశారు దేశంలో దక్షిణాది రాష్ట్రంలో జనాభా తగ్గిపోయిందని రాష్ట్రంలో జనాభా పెరగాలన్నారు జూన్ నుంచి అన్నదాత సుఖీభవ అమలు చేయనున్నట్లు తెలిపారు ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలులోకి తీసుకు రానున్నట్లు చెప్పారు కడప మహానాడులో తన జీవితంలో చూడను స్పందన చూశానని అన్నారు ఎప్పటికీ ఈ ప్రభుత్వాన్ని నిలబెట్టుకునే బాధ్యత ప్రజలదే అని చెప్పారు మరో రెండు నెలల్లో అన్ని ప్రభుత్వ సేవలు వాట్సాప్ గవర్నెన్స్ లో అందుబాటులోకి వస్తాయన్నారు కోనసీమలో 1996 తుఫాన్ రోజులను



గుర్తు చేసుకున్న సీఎం నాడు స్వయంగా చేపట్టిన సహాయక చర్యలు గురించి వివరించారు అందాల కోనసీమలో నా శిష్యుడు జిఎంసి బాలయోగి ఆయన చేసిన అభివృద్ధి ప్రజలకు వివరించారు అందరికీ సామాజిక న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. కొంతమంది మాల మహానాడు ఎస్సీ నాయకులు రిజర్వేషన్ మీద చంద్రబాబు నాయుడుకు పూర్తిగా వివరించగా ఎవరికీ అన్యాయం జరగకుండా వర్గీకరణ చేస్తామని భవిష్యత్తులో జిల్లా స్థాయిలోనూ రిజర్వేషన్లు ఉంటాయన్నారు కుటిల రాజకీయాల చేస్తూ తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకోనని హెచ్చరించారు. నేరుగా సభలో సీఎం చంద్రబాబు నాయుడు కి నేరుగా మహిళలు వారు బాధలు చెప్పుకున్నా. త్వరలో సమస్యలన్నీ పరిష్కరిస్తానన్నారు ముందుగా. అమలాపురం ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు ముమ్మడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు కలెక్టర్ మహేష్ కుమార్ జాయింట్ కలెక్టర్ దీని శాంతి ఎస్ పి కృష్ణారావు మంత్రి వాసంశెట్టి సుభాష్ ఎమ్మెల్యేలు మంత్రులు అధికారులు సీఎం చంద్రబాబు నాయుడు కి ఘన స్వాగతం పలికారు.

నవభూమి
www.navabhoomi.in
9 హైదరాబాద్ సోమవారం 2,జూన్,2025

# బియ్యం దందాకు బ్రేకులు



**అనంతసాగరం-నవభూమి:** పేదలకు పంపిణీ చేసే బియ్యం అక్రమార్కుల పాలవకుండా కూటమి ప్రభుత్వం తీసుకున్నా పటిష్ట ప్రణాళికల్లో భాగంగా రేషన్ బియ్యం పంపిణీ మళ్లీ రేషన్ దుకాణాల వద్దే ప్రారంభించడం వల్లఅనవసర ఖర్చులు తగ్గించడమే కాకుండా లబ్ధిదారులకు వీలుచూసుకుని రేషన్ సరుకులు తెచ్చుకొనే అవకాశం కలగడం విశేషం. అన్ని రేషన్ దుకాణాల్లో బియ్యంతో పాటు ఇతర నిత్యవసర సరుకులు అందుబాటులోకి రానున్నాయి. రేషన్ దుకాణాలు ప్రతినెలా ఒకటవ తేదీనుండి 15 వ తేదీ వరకు ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉండి, వృద్ధులు వికలాంగులకు మాత్రం ఇంటి వద్దకు వెళ్లి రేషన్ బియ్యం అందిస్తామని ప్రభుత్వం చెప్పిన విషయం తెలిసినదే, ఇది ఇలా ఉండగా నిజమైన అక్రమార్కులపై చట్టపరమైన శిక్షలు వేయకపోవడంతో చాప కింద నీరుల రేషన్ బియ్యం దందా మూడు పూలు ఆరు కాయలుగా గ్రామాల్లో కొనసాగుతుందని స్థానిక మండల పలు గ్రామాల స్థానికుల్లో గుసగుసలాడుతున్నాయి. దళారులు తక్కువ రేటుకు బియ్యం కొని వారి గోదాముల్లో నిల్వ ఉంచి అధిక రెట్లకు అమ్మడము ఒక ఎత్తు అయితే కొంతమంది రేషన్ డీలర్లు బియ్యం దందాకు తెరలేపి బియ్యానికి బదులుగా 12 రూపాయల నుండి 15 రూపాయలు పేద లబ్ధిదారునికి చెల్లించి, అలా కొనుగోలు చేసిన బియ్యాన్ని అధిక మొత్తంలో బడా వ్యాపారులకు పంపిస్తారని పలు గ్రామాల్లోని లబ్ధిదారులు చెవులు కోరుకుంటున్నారు. ప్రభుత్వం సామాన్య ప్రజలకు రేషన్ సరుకులు అందేటట్లు చూస్తూ, బియ్యం దందాలో జరిగే అక్రమాలను రెవెన్యూ, సివిల్ సప్లై అధికారులు దృష్టి సారించి అక్రమార్కులపై తగు కఠినచర్యలు తీసుకుంటే, బియ్యం దొందాకు బ్రేకులు పడతాయని, లబ్ధిదారులకు మంచి జరిగేటట్లు చూడాలని అధికారులకు స్థానికులు కోరుతున్నారు.

## ఉపాధి శ్రామికులతో సీఎం చంద్రబాబు కొంతసేపు ముచ్చట్లు



**అమలాపురం. మే31.( కోనసీమ నవభూమి ప్రతినిధి:**ఉపాధి శ్రామికులతో సీఎం చంద్రబాబు కొంతసేపు ముచ్చటించారు కోనసీమ పర్యటన కు వచ్చిన సీఎం చంద్రబాబు ఉపాధి కూలీలతో శనివారం ముచ్చటించారు వారి కుటుంబ నేపథ్యాలు తెలుసుకున్నారు ఉపాధి పనులు ఎలా చేస్తున్నారంటూ ప్రశ్నించారు పెన్షన్ లో సక్రంగా ఇస్తున్నారా లేదా డబ్బులు ఏమైనా తీసుకుంటున్నారా ఎంతమంది పనిచేస్తున్నారని ప్రశ్నించగా 150 మంది పని చేస్తున్నామని ఉపాధి కూలీలు సమాధానం ఇచ్చారు వారితో సీఎం చంద్రబాబు ముచ్చటించటంతో వారు అవధులు లేని ఆనందం ఎంతో వ్యక్తం చేశారు

## ప్రజలు నేరుగా రేషన్ షాప్ ద్వారా నిత్యవసర సరుకులు సద్వినియోగం చేసుకోవాలి









**ఉప్పలగుప్తం-నవభూమి:** నూతనంగా కుటమి ప్రభుత్వం ప్రజలకు మంచి చేసే ఉద్దేశంలో ముఖ్యమంత్రి నారాచంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, తీసుకున్న నిర్ణయం మేలు జరిగే ఆలోచనలు భాగంగా నిత్యవసర సరుకులు రేషన్ ద్వారా ప్రజలకు నేరుగా వెళ్లి ఉద్దేశంతో రాష్ట్రం అన్ని రేషన్ షాపులు ప్రజా ప్రతినిధుల నాయకులు ద్వారా ఆదివారం ప్రారంభోత్సవంలో చేశారు ఉప్పలగుప్తం మండలం గొల్లవిల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న రెండు రేషన్ షాపులు ఉప్పలగుప్తం మండల ఎమ్మార్వో వాసా దివాకర్ ఏడి సంసి ఆధ్వర్యంలో గొల్లవిల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ జోన్నాడ శ్రీ దుర్గ రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభోత్సవం చేశారు ఈకార్యక్రమంలో గొల్లవిల్లి జనసేన దోనిపాటి బాలమ్మ. ఉప్పలగుప్తం టిడిపిమండల అధ్యక్షులు అరిగెల నానాజీ మాజీ సొసైటీ అధ్యక్షులు మారి శెట్టి పుండరీకాక్షుడు .గ్రామ కమిటీ అధ్యక్షులు చీకట్ల ఏసుబాబు. అడబాల సత్యనారాయణ. మద్దింశెట్టి సీతారామస్వామి. జనసేన నాయకులు మంచెం బాలకృష్ణ.సలాది నాగరాజు.మారిశెట్టి నాని. ఉప్పలగుప్తం చీకట్లపాలెం మెయిన్ రోడ్డు, ఏటి మేరక షాపుల్లో వీఆర్వోలు టిడిపి జనసేన నాయకులు ప్రారంభోత్సవంలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో చిక్కం పెద్దబ్బులు, రవణం మధు , పేయ్యల దుర్గారావు, గ్రామ కమిటీ అధ్యక్షులు చిక్కం కాసు, చిక్కం వెంకటకృష్ణ, చిక్కం ఉమేష్, పోలిశెట్టి శివ, సలాది శ్రీనివాసరావు, రంబాలశ్రీను, బిక్కిన ఏసు, సలాది తాతారావు, మోటూరి పేరయ్య నాయుడు, చిక్కం జగదీష్, నవ్వురు శ్రీను, చిల్లా నాగరాజు, గుత్తుల సూరిబాబు, చిక్కంసతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కోనసీమ జిల్లాలో రేషన్ పంపిణీ

**అమలాపురం. జూన్ 1.నవభూమి ప్రతినిధి :**అంబేడ్కర్ కోనసీమ జిల్లా లో ఆదివారం ఉదయాన్నే పండగ వాతావరణంలో రేషన్ షాపులు తిరిగి పునః ప్రారంభించారు జిల్లాలో . అమలాపురంలో ఆదివారం జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ అమలాపురం ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు జిల్లా కలెక్టర్ టి ని శాంతి లబ్ధిదారులకు రేషన్ సరుకులు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం వైఫల్యం వల్లే రాష్ట్రంలో ప్రజలందరూ ఇబ్బందులు పడ్డారని ఆ ఇబ్బందులు రాకుండా మన కూటమి ప్రభుత్వంలో మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ ప్రజలందరికీ ఇబ్బందులు కలకుండా అందరికీ మేలు చేసే విధంగా ఈ బృహత్తర కార్యక్రమం చేపట్టారని అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో కార్డుదారులకు రేషన్ సరుకులు అందించారు 65 ఏళ్ల దాటిన వారికి అంగవైకల్యం అనారోగ్యంతో బెడ్ పైన ఉన్నవారికి ఇంటి వద్దకే వెళ్లి సరుకులు పంపిణీ చేశారు జిల్లాలో 5.37. 000. కార్డులు ఉన్నాయని ఉన్నాయని అన్నారు ప్రతి నెల ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు రేషన్ షాపులు అందుబాటులో ఉంటాయని కలెక్టర్ మహేష్ కుమార్ పేర్కొన్నారు 920 రేషన్ షాపుల ద్వారా లబ్ధిదారులకు సరుకులు పంపిణీ చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో. టిడిపి నాయకులు కూటమి నాయకులు ఆయా శాఖల అధికారులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పారదర్శకంగా రేషన్ బియ్యం అందించడమే లక్ష్యం

ఎమ్మెల్యే వేగేశన









**బాపట్ల - నవభూమి :** రాష్ట్ర వ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా పునః ప్రారంభం చేస్తున్న రేషన్ షాప్ ల వద్దే రేషన్ సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని బాపట్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ఆదివారం ప్రారంభించారు. బాపట్ల మండలం జిల్లెల్లమూడి,బాపట్ల పట్టణం 1వ వార్డు బేతని కాలనీ, కర్లపాలెం మండలం పేరలి గ్రామం, పిట్టలవానిపాలెం మండలం ఖాజీపాలెం గ్రామంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పిట్టలవానిపాలెం మండలం ఖాజీపాలెం గ్రామంలో ?దివ్యాంగులు,65 సంవత్సరాలు దాటిన వృద్ధులకు ఇంటివద్దకు వెళ్ళి రేషన్ సరుకులను ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లాడుతూ ఇకపై నెలలో 15 రోజులపాటు రోజు రెండు పూటల చౌక ధరల దుకాణాల ద్వారా రేషన్ సరుకుల పంపిణీ చెయ్యాలి అనిఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అన్నారు.పేదలకు ప్రభుత్వం అందించే రేషన్ సరుకుల చౌక ధరల దుకాణాలు గత ప్రభుత్వంలో మూసేసి,ఇంటింటికి అందిస్తాం అని రూ.1600 కోట్లతో వాహనాలు కొనుగోలు చేసి, ఇంటింటికి ఇవ్వడం మానేసి నెలలో 1-2 రోజులు మాత్రమే జంక్షన్లలో వాహనం నిలిపి ఇవ్వడంతో ఎంతోమంది పేదలకు ఆ సరుకులు అందక ఇబ్బందులుపడ్డారని అన్నారు.ఆ వాహనం ఎప్పుడు వస్తుందో తెలియక రోజువారీ పనులు మానుకొని, చిరుద్యోగాలకి సెలవు పెట్టుకోవాల్సి వచ్చేదని అన్నారు.మిగిలిన రేషన్ బియ్యం, సరుకులను అక్రమంగా తరలిస్తున్న విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయిలో విచారణ జరిపింది.వేలాది టన్నుల అక్రమ బియ్యాన్ని కాకినాడ, విశాఖ పోర్టుల్లో పట్టుకుంది. వీటిని అరికట్టేందుకు, ప్రతీ పేద కుటుంబానికి రేషన్ సరుకులు అందించేందుకు ఇకపై ప్రతి నెలా 1వ తేదీ నుంచి 15 వ తేదీ వరకు ఉదయం గం.8.ల నుండి మధ్యాహ్నం గం.12.ల వరకు అలాగే సాయంత్రం గం.4.ల నుండి రాత్రి గం.8.ల వరకు రేషన్ డీలర్ల దుకాణాల వద్ద అందించనున్నామని అన్నారు.దీని ద్వారా రద్దీని తగ్గించడమే కాకుండా, ప్రతీ ఒక్క కుటుంబానికి అందేలా చర్యలు తీసుకుంది. అంతేకాకుండా దివ్యాంగులకు, 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఇంటి వద్దనే రేషన్ సరుకులు అందించే సౌకర్యాన్ని కూడా ప్రభుత్వం కల్పించింది. ఈ సదుపాయాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను అని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ తెలిపారు.రేషన్ సరుకులు పంపిణీ అత్యంత పారదర్శకం గా నిర్వహించాలి అని, రేషన్ డీలర్లకు, నిరంతర పర్యవేక్షణ చేయాలని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## రేషన్ సరుకులు పంపిణీలో పాల్గొన్న మాజీ ఎంపీటీసీ నాగభూషణ్ కుమారి



**బాపట్ల - నవభూమి :** మండలంలోని ఈతేరు గ్రామం రేషన్ సరుకులు పంపిణీ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నాగభూషణ్ కుమారి పాల్గొన్నారు.ఆదివారం ఉదయం జూన్ నెలకు సంబంధించిన రేషన్ సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని రేషన్ షాపుల వద్దనే సరుకులను కార్డుదారులకు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు.రేషన్ షాపుల వద్ద కార్డుదారులకు సరుకులను సక్రమంగా పంపిణీ చేయాలని రేషన్ డీలర్లకు సూచించారు.అలాగే స్టాక్ బోర్డు,సరుకుల రికార్డులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచి మార్తమ్మ డీలర్ ఈశ్వరమ్మ, అందే పౌలు సాంబయ్య,తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ మాఫియా కట్టడికే రేషన్ దుకాణల వద్ద పంపిణీ

**బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు**



**బాపట్ల - నవభూమి :** గత ప్రభుత్వ హయాంలో ఇంటింటికి రేషన్ పేరుతో రేషన్ మాఫియా సాధారణ ప్రజల వద్ద నుంచి పేద ప్రజల బియ్యాన్ని దోచుకుని విదేశాలకు అమ్ముకోవడం చేశారని దానినీ నివారించడం కోసమే తిరిగి పాత పద్ధతిలో చౌక ధరల దుకాణం షాపు వద్ద కార్డుదారులకు బియ్యం,సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందని బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు అన్నారు. ఆదివారం 11వ వార్డులోని వైయస్సార్ కాలనీలో ఉన్న చౌక ధరల దుకాణాన్ని సందర్శించి ఆయన ప్రారంభించారు.అనంతరం కార్డుదారులకు ఇచ్చే బియ్యం పంపిణీ విధానాన్ని ఆయన పరిశీలించారు.రేషన్ కార్డు దారులు ప్రతి ఒక్కరు ఇదే పద్ధతిలో ప్రతి నెల ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో 11వ వార్డు ఇన్చార్జి పసుమర్తి ఎలమంద,వార్డు ప్రధాన కార్యదర్శి కుప్పాల నరసింహా,కాగిత రవి,మల్లెల స్వామేలు తదితరులు పాల్గొన్నారు.

## 4న వైసిపి వెన్నుపోటు కార్యక్రమం

**మాడుగుల జూన్ 2 నవభూమి :** ఈనెల 4 న వైసిపి వెన్నుపోటు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మాజీ ఉప ముఖ్యమంత్రి రాష్ట్ర వైసీపీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు బూడి ముత్యాల నాయుడు ఆదివారం తెలిపారు.ఈ సందర్భంగా దేవరాపల్లి వైసిపి క్యాంపు కార్యాలయంలో గోడ పత్రికను విడుదల చేసారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 4 న వైసిపి వెన్నుపోటు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు.ఈ కార్యక్రమం లో నియోజక వర్గం లోని వైసిపి శ్రేణులంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు.



## ముజఫర్‌కు శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర



**బాపట్ల -నవభూమి :** స్టేట్ బ్యాంక్ ఉద్యోగిగా ఉద్యోగ విరమణ పొందుతున్న మాజీ సైనికులు ముజఫర్‌కు రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు అసోసియేషన్ సభ్యులుతో కలసి శుభాకాంక్షలు తెలిపారు.పట్టణంలోని కాపు కళ్యాణ మండపంలో జరిగిన సన్మాన సత్కార సభలో రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిటైర్మెంట్ తర్వాత కూడా క్రమశిక్షణను పాటిస్తూ తన కుటుంబాన్ని ఉన్నతమైన స్థానంలో నిలబెట్టుకున్న ముజఫర్ ఆదర్శప్రాయుడు అన్నారు.మిలిటరీ క్రమశిక్షణను అనుసరించే ప్రతి మాజీ సైనికుడు ముజఫర్ లాగానే సివిల్ జీవితంలో కూడా సక్సెస్ అవుతారన్నారు.బాపట్ల అసోసియేషన్ వ్యవస్థాపకులలో ఒకరైన ముజఫర్‌తో బాపట్ల అసోసియేషన్ సభ్యులకు ఉన్న సత్సంబంధాలను తెలియజేసి,పుష్ప గుచ్చాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ కోశాధికారి పువ్వాడ యల్లమంద,ఉమ్మడి గుంటూరు జిల్లా కోఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరిరావు, సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గా రావు,సి హెచ్ వి.కృష్ణా రావు,ఎస్బిఐ స్వాములు,రుక్మధర రావు,ఖలీల్,వుడా నాగరాజు,సత్య ప్రసాద్ మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నీ విజేత ఎస్బీఐ జట్టు

**రన్నర్స్‌గా సీఏల జట్టు బ్యాటింగ్ చేసి టోర్నీని ప్రారంభించిన ఎమ్మెల్యే దగ్గుపాటి..**

**అనంతపురం జూన్ 01 నవభూమి :** అనంతపురం చార్టర్డ్ అకౌంటెంట్స్ స్పోర్ట్స్ క్లబ్ వారు ఆదివారం నిర్వహించిన క్రికెట్ టోర్నీని ఎస్బిఐ జట్టు గెలుచుకుంది. రన్నర్స్ గా సీఏల జట్టు నిలిచింది. నగరంలోని ఆర్డీటీ స్టేడియం రెండవ మైదానంలో ఉదయం 8 గంటలకు ఈ టోర్నీ ప్రారభమైంది. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై టోర్నీని ప్రారంభించారు. ఉదయం 8 గంటలకు మైదానానికి చేరుకున్న ఆయనకు టోర్నీ నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్న అనంతరం బ్యాటింగ్ చేసి టోర్నీని ఎమ్మెల్యే ప్రారంభించారు. తొలుత కిమ్స్ సవీరా డాక్టర్లు, చార్టర్డ్ అకౌంటెంట్ల మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ లో డాక్టర్ల జట్టుపై సీఏల జట్టు విజయం సాధించింది. అనంతరం ఎస్బిఐ, ఏపీజీబీ జట్ల మధ్య మ్యాచ్ జరగగా ఎస్బీఐ జట్టు విజయం సాధించింది. ఫైనల్స్ లో ఎస్బిఐ జట్టు టోర్నీ విజేతగా నిలవగా, సీఏల జట్టు రన్నర్స్ కు పరిమితం కావాల్సి వచ్చింది. వల్లభ డెవలపర్స్, బౌన్స్ కిడ్స్ క్లబ్ అండ్ గేమ్ జోన్ సహకారంతో నిర్వహించిన ఈ టోర్నీలో విన్నర్స్, రన్నర్స్ జట్లకు ఆదివారం సాయంత్రం బహుమతులు ప్రదానం చేశారు.




## ప్రజలకు మేలుచేసేకూటమి ప్రభుత్వం లబ్ధిదారులు వినియోగించు కోవాలి సర్పంచ్ ఈశ్వరి



**ఉప్పలగుప్తం (నవభూమి):**నూతనంగా కూటమి ప్రభుత్వం నిత్యవసర సరుకులు సంబంధిత రేషన్ షాపు నందు తీసుకునే ప్రతి లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని సర్పంచ్ ఈశ్వరి అన్నారు దానిలో భాగంగా ఉప్పలగుప్తం మండలం కూనవరం నందు సొసైటీ వద్ద ఏర్పాటుచేసిన నిత్యవసర డీలర్ షాపును గ్రామ సర్పంచ్ వాకపల్లి ఈశ్వరి సత్యనారాయణ ప్రారంభించింది ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఆకుల రాము గారు. మాజీ సర్పంచ్ పండు వెంకటేశ్వరరావు మరియు జనసేన పార్టీ అధ్యక్షులు ఆకుల బుజ్జి గారు జనసేన నాయకులు సుందర్నీడి రాజా ఆకుల రాజా ఊటాల రామాంజనేయులు పీల మంగ నేలపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపుల వద్ద సాంకేతిక సమస్యలు అంతరాయం రాకుండా తక్షణ చర్యలు:కలెక్టర్ నిశాంతి



**అమలాపురం. జూన్1 నవభూమి** :జిల్లాలోరేషన్ దుకాణాల వద్ద సాంకేతిక సమస్యల వల్ల రేషన్ పంపిణీకి అంతరాయం కలగకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుంటుంది బయోమెట్రిక్ వ్యవస్థలో తలెత్తిన తాత్కాలిక సాంకేతిక సమస్యలు కారణంగా రేషన్ అందని లబ్ధిదారుల కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపడుతున్నట్లు సాంకేతిక లోపాలు తలెత్తిన రేషన్ షాపుల వద్ద డీలర్లు లబ్ధిదారులు వివరాలను ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేసి వారికి రేషన్ పంపిణీ చేయాలన్న స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు సాంకేతిక సమస్యలు పరిష్కారం అయిన తర్వాత అదే రిజిస్టర్ ఆధారంగా లబ్ధిదారుల బయోమెట్రిక్ వివరాలు సేకరించి బదతాయని తెలిపారు ప్రతి నెల ఒకటి నుంచి 15 వరకు ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు తిరిగి సాయంత్రం నాలుగు గంటల నుండి ఎన్ని గంటల వరకు రేషన్ దుకాణాలు తెరిచే ఉంటాయని లబ్ధిదారులు వారు తీరిక సమయాల్లో వెళ్లి జాయింట్ కలెక్టర్ నిశాంతి ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా కైకలూరు మాజీ జెడ్పిటిసి బొమ్మన బోయిన విజయలక్ష్మి జన్మదిన వేడుకలు



**దెందులూరు జూన్ 1 నవభూమి** :తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు.కైకలూరు మాజీ జడ్పిటిసి సభ్యురాలు తెలుగు దేశం పార్టీ నాయకురాలు కైకలూరు నియోజకవర్గం కో కన్వీనర్ తెలుగుదేశం పార్టీ ఉమ్మడి కృష్ణాజిల్లా మాజీ ఉపాధ్యక్షురాలు బొమ్మన బోయిన విజయలక్ష్మి జన్మదిన వేడుకలు పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. పార్టీ మహిళా నాయకురాలు బొమ్మన బోయిన విజయలక్ష్మి కి పలువురు పుట్టినరోజు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు జాతీయ ఎస్సీ నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు గాలి ప్రసాద్ బాబు తోపాటు పలువురు నాయకులు విజయలక్ష్మి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## మణికేశ్వరంలో రేషన్ షాపు ప్రారంభం..నిత్యావసరాల పంపిణీకి శ్రీకారం

**ఐటిడిపి అధ్యక్షులు కరిముల్లా**



**మణికేశ్వరం, జూన్ 1 (నవభూమి)** రాష్ట్ర ప్రభుత్వ కూటమి పాలనలో నూతనంగా ప్రారంభించిన నిత్యావసర వస్తువుల పంపిణీ కార్యక్రమం భాగంగా, రేషన్ షాపుల ద్వారా ప్రజలకు సౌకర్యంగా సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.ఈ క్రమంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాల మేరకు అద్దంకి మండలం మణికేశ్వరం గ్రామంలో రేషన్ షాపు నెం-28ను నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షుడు షేక్ కరిముల్లా ఆదివారం ప్రారంభించారు.ఈ ప్రారంభ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు షేక్ ఈసువలి, మాధ్యూస్, మౌలాలి, బడావలి, ఆదినారాయణ, రవీంద్ర, అంజయ్య, రూబేను, రహీం, ముస్తఫా, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.ప్రజల కు నిత్యవసయ సరుకుల్ని సమయానుకూలంగా అందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు గ్రామస్థుల అభినందించారు. ఈ షాపు ద్వారా ప్రజలకు నాణ్యమైన సరుకులు న్యాయమైన ధరలకు అందుబాటులోకి రానున్నట్లు కరీమల్లా అన్నారు.